యాంత్రీకరణ సాగుకు ప్రాధాన్యం

బిజినేపల్లి: యాంత్రీకరణ సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే డా. రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఏడీఆర్ డా.సి. సుధాకర్, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. యాంత్రీకరణ వ్యవసాయంతో ఖర్చులు తగ్గుతాయన్నారు. అనంతరం డా.సి. సుధాకర్ మాట్లాడుతూ పంటల సాగులో దుక్కులు నుంచి పంట కోత వరకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. యంత్రాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. పాలెం కేవీకే సమన్వయకర్త డా. ప్రభాకర్‌రెడ్డి, డీఏవో కే.చంద్రశేఖర్, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్, కేవీకే శాస్త్రవేత్తలు, పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.


కిసాన్‌మేళాలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డి, ఏడీఆర్ డా.సుధాకర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నాగర్‌కర్నూల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

తిమ్మాజిపేట: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. మండల నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, మల్లయ్యగౌడ్, శ్రీనివాస్‌బహదూర్, భాస్కర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, ముబారక్, మాదవులు,రవీందర్‌రెడ్డి, మంద్రమౌళి, కిరణ్, అంజిరెడ్డి, బాల్‌నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల రాస్తారోకో

కల్వకుర్తి రూరల్: పాల ధర తగ్గించి పాడి రైతులకు నష్టం కలిగించొద్దని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మార్చాలాలో కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఎంగంపల్లి, కురుమిద్ద, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్ మాట్లాడుతూ పాడి రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లీటర్‌కు రూ.4 ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పాడి పశువులకు దాణా, గడ్డితో పాటు రైతుల రోజువారి ఖర్చులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న పాడి రైతులు

సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని 17వ వార్డు బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీసీ కాలనీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, యాదయ్య, పొదిల రామయ్య, జి అశోక్ పాల్గొని రిలే దీక్షలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో సీసీరోడ్లు వేయాలని, మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్, అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్, కల్యాణ్, రాజు, శ్రీహర్ష, శ్రీకాంత్ తదితరులు దీక్షలకు మద్దతు ప్రకటించారు.


మాట్లాడుతున్న శ్రీనివాసులు

సావిత్రీబాయి ఆశయాలు కొనసాగిద్దాం


కల్వకుర్తిలో సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న నాయకులు


నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: సావిత్రీబాయి ఆశయాలు కొనసాగిద్దామని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు, కపిలవాయి గోపిచారి అన్నారు. సోమవారం స్థానిక లక్ష్మణచారి భవనంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి 128వ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొ్ట్ర శేఖర్, మారేడు శివశంకర్, చిన్నపాట శ్రీనివాసులు, కొమ్ము జక్కయ్య, కర్నే కవిత తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రీబాయి

కల్వకుర్తి రూరల్: భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రీబాయి అని పలువురు కొనియాడారు. బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సావిత్రీబాయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె జీవిత చరిత్రను వివరించారు. సబ్ ప్లాన్ సాధన సమితి నియోజకవర్గ కన్వీనర్ రాజేందర్, నాయకులు ఆనంద్ కుమార్, గంగాధర ఆచారి, విజయ్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, మబ్బు సాయిలు, బాబీ దేవ్, జమ్ముల శ్రీకాంత్, రామ్ పర్వతాలు, భానుచందర్, సురేందర్, మల్లేష్, దారముని గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి వర్ధంతి

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కూడలిలో సావిత్రీబాయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంబు శోభ, సుజాత, శంకరయ్య, యశ్వంత్, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బాలు, వెంకటయ్య, మేరాజ్, రమణ, భరత్, చందరమౌళి పాల్గొన్నారు.

సావిత్రీబాయికి నివాళి

తెలకపల్లి: మండల కేంద్రంలో సావిత్రీబాయి చిత్ర పటానికి స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంపత్ కుమార్, రాము, అఖిల్, శ్రీకాంత్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధనసమితి ఆధ్వర్యంలో

కొల్లాపూర్: పట్టణంలోని పూలే చౌరస్తాలో బీసీ హక్కుల సాధనసమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెబ్బేటి విజయుడు, నాయకులు తుమ్మల శివుడు, కురుమయ్య, ప్రకాష్, అంజి, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, నాగయ్య, బాలస్వామి, దేవేంద్రం తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న మంత్రి



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని గడ్డిగోపులవారి ఎల్లమ్మ దేవతను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నూతనంగా ఎల్లమ్మ దేవతకు నిర్మించిన గుడిని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, దండు నరసింహ, చంద్రయ్య, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసులు, మచ్చకార సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, లక్ష్మయ్య, మల్లేష్, కృష్ణయ్య, శివశంకర్, వెంకటస్వామి, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



వెల్దండ: మండలంలోని రాచూర్ ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ యువ నాయకుడు ముడావత్ హరికిషన్ నాయక్ సోమవారం రూ.100116లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రౌతు బాలకిష్టయ్యగౌడ్, యాదయ్య, పర్వతాలు, వడ్లయాదయ్య, జంగయ్య, కొంగళ్ల జంగయ్య, రాజన్నగౌడు, వెంకటయ్య, మల్లేష్ ముదిరాజ్, రమేష్‌ముదిరాజ్, పడకంటి వెంకటేష్, చంద్రశేఖర్, సురేష్‌రెడ్డి, శివశంకర్, వంశీకృష్ణయ్య, శ్రీశైలం,సుభాష్‌గౌడు తదితరులు ఉన్నారు.

బియ్యం వితరణ



పెద్దకొత్తపల్లి: మండలంలోని కల్వకోల్ గ్రామం చందు కాన్సెప్ట్ స్కూల్‌లో సోమవారం పిడికెడి బియ్యం సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం రెండున్నర క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించారు. ఈ బియ్యాన్ని అనాథ పిల్లలకు, వృద్ధాశ్రమానికి అందజేస్తున్నట్లు కరస్పాండెంట్ ఇంద్రకంటి శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు కిరణకుమార్, ఉపాధ్యాయులు గణపతి, హుస్సేన్, నరసింహ, సమీర, రాణి, అనిత, మేరి, వసంత, శశికళ, మౌనిక, శిరిషా పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

కొల్లాపూర్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు శివవర్మ, సలీం మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని పేదలకు పంచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, నర్సింహ్మ, ఎల్లయ్య, శీను, సమీఉల్లా, నాగశేషి తదితరులు ఉన్నారు.



దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో నూతనంగా హనుమాన్ దేవాలయం, శివాలయ నిర్మాణాలకు సోమవారం మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణాలకు దాతలు ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, గోవర్దన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరబద్రయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడు, వెంకటేష్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

నియామక పత్రం అందజేత


వెల్దండ: రాష్ట్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కూన భాగ్యలక్ష్మిని సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆమెకు నియామక పత్రంను అందజేశారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



పెంట్లవెల్లి: పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ విజయసింహాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ 20 ఏళ్ల కిందట సర్వే నంబర్ 22, 27 లలో 14 ఎకరాల 39 కుంటల భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటి వరకు భూమిని పంపిణీ చేయలేదని వాపోయారు. జటప్రోల్‌లో కూడ సర్వే నంబర్ 177లో ఉన్న ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, కురుమయ్య, ఓంకార్, తిమ్మస్వామి, ఖాదర్, గోవిందమ్మలు పాల్గొన్నారు.

బాధితురాలికి పుస్తెలతాడు అప్పగింత



కల్వకుర్తి టౌన్: కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కల్వకుర్తి–మహబూబ్‌నగర్ సర్వీస్ నడుస్తోంది. ఈ నెల 8న జడ్చర్లలో జటావత్ మంగమ్మ బస్సులో ప్రయాణించింది. మార్గమధ్యలో గంగాపూర్ వద్ద బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును మరిచి బస్సు దిగి వెళ్లిపోయింది. కండక్టర్ జమీల్‌ఫాతిమా బేగం గమనించి బ్యాగ్‌ను పరిశీలించగా అందులో బంగారు మంగళసూత్రం కనిపించింది. డ్రైవర్, కండక్టర్లు కల్వకుర్తి డిపో అధికారులకు ఇచ్చారు. డిపో మేనేజర్ సుభాషిణి బాధిత మహిళ వివరాలను సేకరించి పుస్తెలతాడును సోమవారం మహిళకు అప్పగించారు. బస్సు డ్రైవర్, కండక్టర్లను డిపో అధికారులు అభినందించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



తాడూరు: అంగన్‌వాడీ టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని సూపర్‌వైజర్ వనజ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల వివరాలు, బాలింతల నమోదును పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం వివిధ అంశాలపై వర్కర్లకు అవగాహన కల్పించారు.

అభ్యసన సామర్థ్యాలపై పరీక్ష




బిజినేపల్లి: మండలంలోని కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థుల మొక్క సామర్థ్యాలపై జిల్లాకు చెందిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ సుమలత పరీక్షను నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పరీక్షలో తెలుగు, గణితం, ఆంగ్ల ఎఫ్‌ఎల్‌ఎన్ సామర్థ్యాలను విషయాల వారీగా పరిక్షించి రిపోర్టును జిల్లాకు తెలియపరుస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, రామకృష్ణ, శ్రీకాంత్, లావణ్య, భారతి, ఫహేదా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



పెంట్లవెల్లి: ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన మెనూను పాటించాలని ఎవరైన నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈఓ ఇమ్మాన్యుయేల్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గోపులాపూర్ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలోని రికార్డులను, హాజరు పట్టిక, స్పోర్ట్స్ మెటీరియల్‌ను, వంటగదిని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ముమ్మరంగా రైతు సంఘం సభ్యత్వాలు



తాడూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బలాన్‌పల్లిలో సభ్యత్వాలను ప్రారంభించారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గూళ్ళ రవి, కోశాధికారిగా ధర్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం నాయకులు జైపాల్ రెడ్డి, కొడన్న గౌడ్, వెంకటస్వామి, రాములు, సుల్తాన్ పాల్గొన్నారు.

17, 18న అంగన్‌వాడీల ధర్నా

కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఈ నెల 17, 18న అంగన్‌వాడీలు 48 గంటల ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఐసీడీఎస్ సీడీపీఓకు ఆయన వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఈశ్వర్ ఆరోపించారు. కార్యక్రమంలో ఉసేనమ్మ, ఈశ్వరమ్మ, పుష్పలత, శ్రీలత, భాగ్యలక్ష్మి, భారతి తదితరులు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని రెడ్డి భవనంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. మహిళలకు ఆటలు, పాటల పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి



వెల్దండ: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మర్రిగుంతతండా, గొల్లోనిపల్లి, చౌదర్‌పల్లి, రాఘయపల్లి, తుంకిబండతండా పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎఫ్‌ఎల్‌ఎన్ శాంపిల్ సర్వేను పరిశీలించారు. రెండో తరగతి విద్యార్థులకు ఎఫ్‌ఎల్‌ఎన్ ద్వారా అందిస్తున్న విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం వంటి అంశాలను నేర్పించాలని సూచించారు. అనంతరం రికార్డులను తనఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షలు

కందనూలు: జిల్లాలో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 6036 మంది విద్యార్థులకు గాను 5880 మంది హాజరయ్యారు. జనరల్ విభాగంలో 4755 మందికి గాను 4620 మంది, ఒకేషనల్ విభాగంలో 1281 మందికి గాను 1260 మంది హాజరయ్యారు. జనరల్ విభాగంలో 135 మంది, ఒకేషనల్ విభాగంలో 21 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఐఈఓ వెంకటరమణ తెలిపారు.

అనారోగ్యంతో జాగృతి జిల్లా అధ్యక్షురాలు మృతి

కల్వకుర్తి రూరల్: తెలంగాణ జాగృతి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు మిరియాల పావని (55) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమించి మృతిచెందినట్లు కుటుంటసభ్యులు తెలిపారు.

పెట్రోలు చోరీకి యత్నం

నాగర్‌కర్నూల్ క్రైం: ద్విచక్రవాహనంలో పెట్రోల్ చోరీకి యత్నిస్తున్న బాలుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన సోమవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన ఓ బాలుడు శ్రీపురం రోడ్డులోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఇంటి ముందు నిలిపిన ద్విచక్రవాహనం నుంచి పెట్రోల్ చోరీ చేస్తున్నాడు. స్థానికులు గమనించి బాలుడిని పట్టుకున్నారు. డయల్ 100కు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాలుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇసుక టిప్పర్ సీజ్: కేసు నమోదు

తిమ్మాజిపేట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సోమవారం పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల నుంచి మరికల్‌కు వస్తున్న ఇసుక టిప్పర్‌ను పోలీసులు తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతిపత్రాలు లేకపోవడంతో టిప్పర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దాడి చేసిన ఘటనలో..

మండలంలోని గొరిటలో జిల్లె శేఖర్‌రెడ్డిపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైంది. పొలం నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్న శేఖర్‌రెడ్డిపై పాత కక్షల కారణంగా అదే గ్రామానికి చెందిన తొట్టేటి బక్కయ్య ఆయన కుమారుడు తొట్టేటి రాజు దాడి చేశారు. బైక్‌ను ధ్వంసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కత్తితో వ్యక్తి హల్‌చల్

మండలంలోని మన్యానాయక్ తండాలో ఓ వ్యక్తి కత్తి పట్టుకొని తండాలో ఇళ్లపై దాడి చేసేందుకు యత్నిస్తున్నాడని తండావాసులు వాపోయారు. మానసిక పరిస్థితి బాగాలేకపోవడంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారోనని భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు అతడిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించాలని కోరుతున్నారు.

'గురుప్రీత్‌సింగ్ కుటుంబానికి రూ.కోటి ఇవ్వాలి'

అచ్చంపేట రూరల్: ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుని మృతి చెందిన గురుప్రీత్‌సింగ్ కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఇవ్వాలని శివసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

క్లుప్తంగా

ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

అమ్రాబాద్: మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌ను సోమవారం ఎంపీడీఓ జగదీశ్వర్ తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల హాజరు, మెనూ రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వార్డెన్ కాశన్నకు సూచించారు. సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

అండర్ డ్రెయినేజీ నిర్మించాలని వినతి

వెల్దండ: మండలంలోని చెదురుపల్లిలో అండర్ డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు పోతే అశోక్, లక్ష్మణ్‌లు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. మురుగు పారుతోందని దుర్వాసన వెదజల్లుతోందని వాపోయారు. దోమల తీవ్రత కారణంగా రోగాలబారిన పడుతునట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



వెల్దండ: మండలంలోని గుండాల అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలస్వామిశర్మ, కృష్ణయ్యశర్మ, వీరేశంశర్మ, శివకుమార్‌శర్మ, నరహరిశర్మ, సంతోష్ శర్మ, సురేష్‌శర్మ, తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ


కల్వకుర్తి: పట్టణంలోని ఫైజ్ ఏ మోయిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సయ్యద్ షకీల్ సమకూర్చిన నిత్యావసర సరుకులను మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ 50 మంది పేద ముస్లింలకు పంపిణీ చేశారు. నయీమ్, ఎజాస్, శ్రీనివాసులు, సయ్యద్ మసూద్, ఎంఐఎం పట్టణాధ్యక్షుడు సత్తార్, సాబేర్, యహీయా ఖాన్, రవి గౌడ్, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని దేశిటిక్యాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. తాగునీరు, వీధిలైట్లు, సీసీ రోడ్లు, మురుగుకాల్వలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించక పోతే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేవరాజు, బాలస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక



కల్వకుర్తి రూరల్: తెలంగాణ బుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్ హాజరై కమిటీని ఎన్నుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా కల్వకుర్తి చెందిన బృంగి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా బంగారయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమ్లా నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పరమేష్ చారి, కోశాధికారిగా మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా భాను సింగ్ తదితరులు ఎన్నికయ్యారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన టెన్త్ ప్రశ్నపత్రాలు

వెల్దండ: 10వ తరగతి పరీక్ష ప్రశ్న పత్రాలు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. సోమవారం డిపాంట్మెంటల్ అధికారులు భద్రపరిచారు. అనంతరం ప్రశ్నపత్రాలకు సీల్‌వేసి బాక్స్‌లలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 21వ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అనంతరం పరీక్షనిర్వాహకులు బాలీశ్వర్, కల్వకుర్తి ఎంఈఓ శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.